

అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక


సంపుటి: 16 సంచిక: 280 ఎడిటర్: కె.యువరాజ్ మంగళవారం 21-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్ధిక
శుభాకాంక్షలు


# 11 లక్షలతో ఒక్కో ఇల్లు

**- ప్రభుత్వ వాటా రూ.5 లక్షలు.. రిజిస్ట్రేషన్ ఉచితం - 528 చ.అడుగుల ఫ్లాట్.. క్యూర్‌లో ఇందిరమ్మ ఇళ్లకు విధివిధానాలు - నేటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు - వచ్చే ఏడాది ఈ ఇళ్లనుంచే బోనాలు: పొంగులేటి**




**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో 'ఇందిరమ్మ ఇండ్లు' పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాలకుగాను తొలి విడతగా 16 నియోజకవర్గాల్లో ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. పైలట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున నిర్మాణం చేపట్టనుంది. బహుళ అంతస్తుల విధానంలో నిర్మించే ఈ ఇళ్లను ఫ్లాట్‌ల రూపంలో లబ్ధిదారులకు అందించనుంది. ఒక్కో ఫ్లాట్ విస్తీర్ణం 528 చదరపు అడుగులు ఉండనుండగా.. దీని నిర్మాణ వ్యయం రూ.11 లక్షలు కానుంది. ఇందులో రూ.5 లక్షలు ప్రభుత్వ వాటా కాగా, రూ.6లక్షలు లబ్ధిదారుల వాటాగా నిర్ణయించారు.దఅయితే ఈ రూ.6 లక్షలను నాలుగు విడతలుగా చెల్లించే వెసులువాటు కల్పించనున్నారు. మొత్తంగా ఒక్కో చదరపు అడుగుకు రూ.1,136 చొప్పున ధరకు లబ్ధిదారులకు ఇళ్లు అందనున్నాయి. ఈ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి విధివిధానాలు, అర్హతలు, మార్గదర్శకాలను సోమవారం సచివాలయంలో క్యూర్ పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు, హౌసింగ్ శాఖ కమిషనర్ వి.పి.గౌతమ్‌తో కలిసి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. క్యూర్ పరిధిలో తొలి విడతగా ఇప్పటికే స్థలాలు గుర్తించిన 16 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ ఇళ్ల కోసం దరఖాస్తులను ఈ నెల 21 నుంచి ఆగస్టు 10 వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు.

## మ్యాచ్ పాయింట్‌లో ఘనంగా ముగిసిన యోనెక్స్

**-సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2026**



**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** రంగా రెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం (బ్యాట్) అనుమతితో నిర్వహించిన యోనెక్స్ -సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్ (అండర్-15) బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026 ఆదివారం మణికొండలోని మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ స్టేడియంలో ఘనంగా ముగిసింది. మూడు రోజులపాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న యువ షట్లర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అలరించారు. బాలుర సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో అద్భుత ఆటతీరుతో చిన్మయ్ వాంకెడే విజేతగా నిలిచి డబుల్ క్రౌన్‌ను సొంతం చేసుకోగా, బాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో షాన్వి రెడ్డి నిమ్మ రెండు స్వర్ణ పతకాలు సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. టోర్నమెంట్ రెండో రోజు భారత ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ స్టేడియాన్ని సందర్శించి పోటీలను వీక్షించారు. యువ క్రీడాకారుల ఆటతీరును అభినందిస్తూ, మరింత కృషి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారికి ప్రోత్సాహం అందించారు. ఆయన రాకతో క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.

ముగింపు కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పి.యు. భాస్కర్ బాబు, పి. రమేష్ రెడ్డి, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం సలహాదారు కె. లక్ష్మణ్, బ్యాట్ కోశాధికారి కె. వంశీధర్, సంయుక్త కార్యదర్శి (ఈవెంట్స్ అండ్ ప్లేయర్స్) యూవీఎన్ బాబు, ప్రముఖ కోచ్ జేబీఎస్ విద్యాధర్, మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ ముప్పాల వేణు, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి కారెడ్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువ క్రీడాకారులు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీల్లో నిరంతరం పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెంపొందించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ ముప్పాల వేణు మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే ఇలాంటి రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పాల్గొనడం వల్ల పిల్లల్లో ఆటపై నైపుణ్యం, మానసిక ధైర్యం, పోటీతత్వం మరింత పెరుగుతాయని అన్నారు. ఇలాంటి పోటీలు భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక టోర్నమెంట్లను నిర్వహించి యువ క్రీడాకారులకు అత్యుత్తమ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

అనంతరం టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, స్పాన్సర్లు, వాలంటీర్లు మరియు నిర్వాహకులకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.




**కోరికలు తీర్చే కొంగు బంగారం మెదక్ జిల్లాలోని**

## బొంతపల్లిలో వెలిసిన స్వయంభు వీరభద్ర స్వామి ఆలయం





**మెదక్, జులై 20 (వన్‌నేషన్):** మెదక్ జిల్లాలోని వీరన్న గూడెం బొంతపల్లిలో వెలిసిన స్వయంభు వీరభద్ర స్వామి ఆలయం భక్తుల కోరికలు తీర్చడంలో ప్రసిద్ధి గాంచింది. ఈ ఆలయం దాదాపుగా 700 సంవత్సరాల నుండి నిత్యం పూజలు అందుకుంటుంది. ఇదొక పుణ్యక్షేత్రం అని ఇక్కడ వీరభద్ర స్వామిని దర్శించుకుంటే కష్టాల నుండి విముక్తి పొందుతామని ఎలాంటి కోరికలైనా నెరవేరుతాయని అది విని మా వి టీవీ తెలంగాణ ఛానల్ బృందం అక్కడికి వెళ్ళింది. అక్కడికి వెళ్ళిన తర్వాత ఆలయాన్ని చూసాక మమ్మల్ని ఆ విన్న దాన్ని కంటే సంభ్రమాశ్చర్యాలతో ఎంతో ముంచేసింది. వీరభద్ర స్వామికి జరుగుతున్న అభిషేకాలు, పూజలు ఎంతో భక్తశ్రద్ధలతో జరుగుతున్నాయి. దాని వెనుక ఉన్న భద్రకాళి అమ్మవారికి ఎనిమిది శ్రీ చక్ర పీఠాలతో పూజలు అందుకుంటూ వర్ధిల్లుతుంది. అక్కడికి వస్తున్న భక్తులు ఎన్నో ఏళ్ల నుండి తాము వస్తున్నామని మా కుల దైవం అని తమ కోరికలు ఎన్నో తీర్చారని పేర్కొన్నారు. అట్లాగే అక్కడ దేవాలయాన్ని దర్శించుకోవడంతో పాటు ఉండేందుకు వసతి గృహాలు కూడా ఎంతో బాగుంటాయి అని అన్నారు. ఇవి వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. 2002 నుండి వారు అక్కడికి వచ్చే భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ చేస్తున్నారు. ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులతో వారు 2014లో అక్కడికి వచ్చే భక్తుల కోసం వసతి గృహము ఏర్పాటు చేశారు. అందులో

లో

## ఆక్వా రంగాన్ని ఆదుకోండి

**- సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వండి.. ఫిష్ మీల్ ఎగుమతిని నియంత్రించండి**



**అమరావతి, జులై 20 (వన్‌నేషన్):** పొగాకు, ఆక్వా రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఎం చంద్రబాబు ముగ్గురు కేంద్ర మంత్రులకు సోమవారం వేర్వేరుగా లేఖలు రాశారు. సోయాబీన్ మీల్ దిగుమతికి అనుమతివ్వాలని, డీజీఎఫటీ ద్వారా ఫిష్ మీల్ ఎగుమతిని నియంత్రించాలని, ఎఫ్‌సీవీ పొగాకు ఎగుమతిని ప్రోత్సహించాలని, ఏరియేటర్లు, ప్రాసెస్ చేయని పొగాకుపై జీఎస్టీ తగ్గించాలని, అమరావతిలో ఎన్ఎ దఫడీబీ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రులను కోరారు. జన్యుపరంగా మార్పు చేసిన సోయాబీన్ మీల్‌ను దిగుమతి చేసుకునేందుకు రొయ్యల మేత తయారీదారులకు అనుమతి ఇవ్వాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్‌సింగ్‌కు లేఖ రాశారు.

# ఇంద్రపాలనగరం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు

## - నిర్వహించిన రామన్నపేట మండల న్యాయ సేవ అధికార సంస్థ - హాజరైన లీగల్ సర్వీసెస్ టీమ్





**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూలై 20 (వన్ నేషన్) :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం, సిరిపురం గ్రామాలలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్యానల్ అడ్వకెట్లు కునూరు శ్రీనివాస్, యాదాసు యాదయ్యలు హాజరయ్యారు. ఇంద్రపాలనగరం గ్రామంలో సర్పంచ్ గర్దాసు విక్రమ్, సిరిపురం గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ల అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా అన్ని రంగాలలో ముందు ఉండాలాంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలని అన్నారు. విద్యా వ్యవస్థ వల్లనే ప్రపంచాన్ని మార్చే అవకాశం ఉంటదనీ, ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించారు. అందరికీ పలు రకాల చట్టాలపై అవగాహన పొందాలని, విద్యా హక్కు చట్టం, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, లేబర్ చట్టాలు, మాదక ద్రవ్యాలు, అన్ని రకాలుగా ఎలాంటి సమస్య వచ్చిన చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పిల్లకి గాని, పెద్దలకి గాని, వృద్ధులకు గాని ఏ సమస్య ఎదురైన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లలో గానీ, మండల స్థాయిలో ఉన్న న్యాయ సేవ అధికార సంస్థ దృష్టికి గాని తీసుకురావాలని, ఎవరు కూడా అధైర్య పడవద్దని సూచించారు. చెడు దారి పట్టించే ఆలోచనలు పక్కకి నెట్టేసి, ఏమి ఆలోచనలు చేసిన మంచి నిర్ణయాలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సమాజం పట్ల మంచి అవగాహనతో ఉండాలన్నారు. సమాజంలో మన హక్కులు, బాధ్యతలు నిర్వహణలో భాగస్వామ్యులు కావాలన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ అనూష రమేశ్, ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శి లు వి. నరేందర్, జ్యోతి, జిపిఓ శ్రీనివాస్, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, గ్రామాల ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ ఆలయం అభివృద్ధికి సర్పంచ్ విక్రమ్ ప్రత్యేక చొరవ దాతల సహకారంతో

# స్నానపు గదుల నిర్మాణానికి శ్రీకారం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూలై 20 (వన్ నేషన్) :** ఇంద్రపాల ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి దర్శనం కోసం వివిధ ప్రదేశాల నుండి వచ్చే భక్తులకు మంచి వసతి సదుపాయాలు కల్పించే ఏర్పాట్లలో భాగంగా సర్పంచ్ కోరిక మేరకు ధాతలు అందిస్తున్న సహకారంతో భక్తులకు వసతి సౌకర్యాలకు నిర్మాణాలు చేస్తున్నారు. ధాత భువనగిరి కవిత శ్రీనివాస్ తండ్రి బుగ్గయ్య ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద స్నానపు గదుల నిర్మాణం కోసం ముందుకు రావడం జరిగింది నేడు నిర్మాణ పనులను.సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్ల జయసుధ స్వామి, పంచాయతీ కార్యదర్శి.నరేందర్,సింగణబోయిన గణేష్,రాస వెంకటేష్,రాజన్నగారి రమేష్,పాలసంఘము చైర్మన్ కంబాలపల్లి శ్రీశైలం,చేనేత సహకారసంఘము చైర్మన్ రవ్వ నర్సింహా,ఈర్లపల్లి మల్లయ్య, గోళ్లేపల్లి యాదయ్య,వడ్లకొండ బిక్షపతి,సింగణబోయిన మల్లేశం, కూకుట్ల సత్తయ్య,కాటేపల్లి రమేష్,బొల్ల మత్యగిరి,నీరుడు వెంకటేష్,నీరుడు నరేష్, గర్ధాస్ సాయి,గర్ధాస్ శ్రీకాంత్,అమినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ" కథల సంపుటి ఆవిష్కరణ

## కల్నల్ కె.ఎస్. రావు చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరణ



**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** దేశవ్యాప్తంగా సాహిత్యాభిమానులకు సుపరిచితుడైన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, 'మై గిఫ్ట్' స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు డా. పెరుక రాజు రచించిన "అవ్వ" కథల సంపుటిని ఆర్మీ అధికారి, సాయి సెక్యూరిటీ అధినేత కల్నల్ కె.ఎస్. రావు నేడు సికింద్రాబాద్‌లోని తన కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కల్నల్ కె.ఎస్. రావు మాట్లాడుతూ, దేశ రక్షణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, మరోవైపు సాహిత్య సృజనలోనూ విశేష కృషి చేయడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు.ఒకే భాషకు పరిమితం కాకుండా పలు భారతీయ భాషల్లో విలువైన సాహిత్యాన్ని అందిస్తూ, ఆర్మీ విధుల నడుమ కూడా నిరంతర సాహిత్య సేవ కొనసాగించడం డా. పెరుక రాజు అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు.

## ఆర్ బి వి ఆర్ ఆర్ మహిళా కళాశాల సగర్వంగా

# 15వ గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ







**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** ఆర్ బి వి ఆర్ ఆర్ మహిళా కళాశాల తన 15వ గ్రాడ్యుయేషన్ డేని జరుపుకుంది, 2024-2025 బ్యాచ్‌కి చెందిన 302 మంది విద్యార్థులను గ్రాడ్యుయేట్ డిగ్రీలతో సత్కరించింది. తెలంగాణలోని మహిళలకు నాణ్యమైన మరియు సరసమైన విద్యను అందించాలనే దృక్పథంతో 1954లో రాజా బహదూర్ వెంకట రామారెడ్డిచే స్థాపించబడిన ఈ కళాశాల విద్యాపరమైన నైపుణ్యం యొక్క వారసత్వాన్ని కొనసాగిస్తూనే ఉంది.

ఎన్ ఏ ఏ సి ఐదవ అక్రిడిటేషన్ సైకిల్‌లో 'ఏ' గ్రేడ్‌ని సంపాదించిన ఈ సంస్థ తెలంగాణలో మొదటిది మరియు రెండవ దేశంగా నిలుస్తుంది. ఇటీవల, నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ యొక్క 150-300 బ్యాండ్‌లో స్థానం సంపాదించుకుంది, ఇది ఉన్నత విద్యలో దాని పెరుగుతున్న స్థాయిని ప్రతిబింబిస్తుంది.

ముఖ్య అతిథి శ్రీమతి. హైదరాబాద్‌లోని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి గ్రాడ్యుయేషన్ డే ఉపన్యాసం చేశారు. పల్లెటూరి విద్యార్థి నుంచి సిటీలో ఆఫీసర్‌గా ఎదిగే వరకు తన ప్రయాణాన్ని పంచుకుంటూ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపింది. యువతులు సానుభూతితో పాటు దేశ ప్రజలతో నిజమైన అనుబంధాన్ని కలిగి ఉన్న నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని శ్రీమతి సుమతి కోరారు. ఆర్‌బివిఆర్‌ఆర్ మహిళా కళాశాల మహిళా విద్యకు సుదీర్ఘకాలం పాటు సేవలందిస్తున్నందుకు మరియు తెలంగాణలోని మహిళల విద్యా మరియు వ్యక్తిగత ఎదుగుదలకు ప్రోత్సాహకరమైన వాతావరణాన్ని సృష్టిస్తున్నందుకు ఆమె ప్రశంసించారు. గౌరవ అతిథి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని పరీక్షల నియంత్రణాధి కారి ప్రొఫెసర్ కె. శశికాంత్ విద్యార్థుల భవిష్యత్తు ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.

కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె. అచ్యుతాదేవి గ్రాడ్యుయేట్‌లను అభినందించారు మరియు వారి కృషి మరియు అంకితభావాన్ని కొనియాడారు. సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ప్రొఫెసర్ కె. సుదర్శన్ రెడ్డి మరియు హైదరాబాద్ మహిళా విద్యా సంఘం (హెచ్‌ఎంవిఎస్) కార్యదర్శి ప్రొఫెసర్ కె ముత్యం రెడ్డితో పాటు అధ్యాపక బృందంలోని ముఖ్య సభ్యులు కాన్వకేషన్‌ను సత్కరించారు.

హ్యుమానిటీస్, సైన్సెస్, కంప్యూటర్స్, కామర్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ వంటి వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్ ప్రదానం చేశారు. పరీక్షల నియంత్రణాధికారి శ్రీమతి బి. మంజుల, గ్రాడ్యుయేట్‌లు తదుపరి విద్యను అభ్యసించడంలో మరియు విజయవంతమైన వృత్తిని కొనసాగించడంలో తమ డిగ్రీలను సద్వినియోగం చేసుకుంటారని విశ్వసిస్తూ వారిపై తనకున్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉత్తరీయాలు (స్టోల్స్) ధరించారు మరియు పూర్వ విద్యార్థులు సెల్ఫీ బూత్‌ల వద్ద మెమరీ లేన్‌లో విహారయాత్ర చేశారు, పాత స్నేహితులతో మళ్లీ కనెక్ట్ అయ్యారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థులతో బలమైన సంబంధాలను ఏర్పరచుకునే అవకాశాన్ని అందించింది మరియు పూర్వ విద్యార్థుల కమిటీలో భాగమవ్వడానికి గ్రాడ్యుయేట్‌లను ఆహ్వానించింది.

డాక్టర్ ఎం సుచిత్ర మరియు డాక్టర్ కె స్వప్న నేతృత్వంలోని కాన్వొకేషన్ కమిటీ, అదనపు పరీక్షల నియంత్రణాధికారులు మరియు పరీక్షా శాఖలోని ఇతర సిబ్బంది నుండి బలమైన మద్దతుతో ఒక చిరస్మరణీయ వేడుకను నిర్వహించింది.

## సదాశివపేట లో జగన్నాథ రథ యాత్ర ను ప్రారంభించిన

# డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి

### సదాశివపేట పట్టణం లో ఇస్కాన్ ఆధ్వర్యం లో వైభవంగా జగన్నాథ రథయాత్ర



**సదాశివపేట, జులై 20 (వన్‌నేషన్):** అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో సదాశివపేట పట్టణంలో శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకకు డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు.ఈ రథయాత్ర సదాశివపేట దుర్గమ్మ గుడి నుండి ప్రారంభమై శాస్త్రి రోడ్, హైవే, సుభాష్ రోడ్, గాంధీ చౌక్ మీదుగా బసవ సదన్ వరకు సాగింది. రథం కదిలిన వెంబడి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'జగన్నాథ్ కీ జై' అంటూ హరినామ స్మరణ చేశారు. యాత్ర పొడవునా భక్తులు చేసిన భజనలు, ఆధ్యాత్మిక నాట్యాలు, సంకీర్తనలతో పట్టణ వీధులన్నీ భక్తిపారవశ్యంతో మారుమోగాయి. ముఖ్యంగా మహిళా భక్తులు సాంప్రదాయ దుస్తులలో ప్రదర్శించిన కోలాట నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వీక్షకులను అలరించాయి. భక్తులకు ఎక్కడికక్కడ ఇస్కాన్ నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

సదాశివపేట పట్టణంలో జగన్నాథ రథయాత్రను నిర్వహిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందిస్తున్న ఇస్కాన్ స్థానిక శాఖ ప్రతినిధులను నిర్మలా జగ్గారెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం లో సదాశివపేట మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లె అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరు, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, నాయకులు సత్యనారయణ, పృథ్వీ రాజ్, ఇస్కాన్ ప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధిని విస్మరిస్తే సహించం

**- ఎస్సీ స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలి - మున్సిపల్ ఆఫీసును ముట్టడించిన దళితులు**





**ఎమ్మిగనూరు, జూలై 20 (వన్‌నేషన్):** ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధిని విస్మరిస్తే సహించబోమని, పార్టీలకతీతంగా ఉద్యమించి పాలకుల మెడలు వంచుతామని డా. బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి జి.ఆనంద్ చైతన్య మాదిగ, కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి సప్పోగు తిమ్మన్న, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్ లు పేర్కొన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి ఆధ్వర్యంలో కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్, ఏఐకేఎంఎస్, ఎస్సీ బేడ బుడగ జంగం రిజర్వేషన్ పోరాట సమితి ల నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి మునిసిపల్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున దళితులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. గంటపాటు మున్సిపల్ కార్యాలయం గేటు ముందు బైఠాయించి ముట్టడించారు. పట్టణంలోని ఎస్సీ స్మశాన వాటిక అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని నినదించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేతలు మాట్లాడుతూ 1996 లో రాష్ట్ర ప్రభుత్వం పట్టణంలోని దళితులకు ఎస్సీ స్మశాన వాటిక కొరకు 7 ఎకరముల భూమి కేటాయించిందని కేటాయించి 30 ఏళ్లు గడిచినా మున్సిపల్ అధికారులు మౌళిక వసతులు కల్పించలేద న్నారు. ప్రహారి గోడ పడమర దిశలో కూలిపోయి 10 సంవత్సరములు గడుస్తున్నా పునర్నిర్మాణం చేయడంలో మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారని ఆవేదన చెందారు. స్మశాన భూమిలో ముళ్ళకంప చెట్లు పెరిగి పోవడంతో ఖననం సమయంలో దళితులు ఇబ్బందులకు గురవుతున్నారని దుయ్య బట్టారు. స్మశాన వాటికకు గేటు నిర్మించి, ముఖ ద్వారం బోర్డుతో పాటు అంతర్గత రోడ్ల నిర్మాణం, మొక్కలు పెంపకం, నీటి సౌకర్యం, విద్యుత్ లైట్లు ఏర్పాటు, కాటి కాపరి గది, ఖననం నకు ముందు ప్రార్థన నిమిత్తం ఓపెన్ హాల్ వంటి పనులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు మేరకు తక్షణమే ప్రారంభించాలని కోరారు. డాబాబూ జగ్జీవన్ రామ్ కాలనీ ముఖద్వారం ను సాధారణ నిధులతో నిర్మించాలని, పాత హరిజనవాడకు నామకరణం చేసిన అంబేద్కర్ నగర్ గా బోర్డు వేయాలని, పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని, దళిత యువతకు గ్రంథాలయమును ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో సోమప్ప సర్కిల్ నందు నిరవధిక దీక్షలు చేపట్టి దళితుల ఐక్యతను ప్రదర్శిస్తామని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి డిమాండ్లతో కూడిన వినతి పత్రమును అందజేశారు. దళితులు కోరిన డిమాండ్ల పరిష్కారమునకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నిర్ణీత గడువులో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు సుమాల అంతోని, సుమాల రాజు, ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి గంజహళ్లి మహాదేవ్ మాదిగ, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా అధ్యక్షులు కె. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కోరిశెట్టి మాల మధుబాబు, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు మాల సత్యనారాయణ, ఎస్సీ బేడ బుడగ జంగం రాష్ట్ర నాయకులు రుద్రాక్షల దస్తగిరి, డా. ఎర్రకోట సంకుల మహా లింగప్ప, యం.బి.యెరూషలేం చర్చి జాయింట్ సెక్రటరీ, అడ్వకేట్ మద్రి హిజికియా, డి.వై.ఎఫ్.ఐ. అడ్డాకుల సురేష్,ఎస్సీ కాలనీ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, పెనుబడి ఇమ్మానుయేల్, వన్నెల అజయ్, కూలూరు ఇసాక్, జకరయ్య, సజీవ శాస్త్రి, కదిరికోట రాజ్ కుమార్, అశోక్ ఆర్ట్స్,మద్రి చంద్ర, జగతాప్ జై పాల్, చిన్న, నాగరాజు, మోష తదితరులు పాల్గొన్నారు.

# ముద్దుబిడ్డలకు పూల శాలవలతో సీల్డ్ ఇచ్చి ఘన సన్మానం



**తాడపత్రి, జులై 20 (వన్‌నేషన్):** ఆల్ ఇండియా నీట్ పరీక్షలో ర్యాంకులు సాధించిన మన నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆధ్వర్యంలో ముద్దుబిడ్డలకు పూల శాలవలతో సీల్డ్ ఇచ్చి ఘన సన్మానం. అనంతపురం జిల్లా తాడపత్రి నియోజకవర్గం తాడపత్రి పట్టణంలో పుట్లూరు రోడ్డు టిటిడి కళ్యాణ మండపం వద్ద నూర్ భాషా ముస్లిం (దూదేకుల) సేవా సంఘం ఆఫీసు లో ఈరోజు ఆలిండియా నీట్ పరీక్షల్లో ర్యాంకులు సాధించినవేసి ముద్దు బిడ్డలకు ఎస్ సమీరా, జీ అంజద్ మరప్, డి ప్రమోద్ , సి, చాంద్ హఫీజ్ సవాజ్ పూలమాల శాలవాలతో, షీల్డ్ లను ఇచ్చి ఘనంగా,సన్మానించిన తాడిపత్రి నూర్ భాషా(దూదేకుల) సేవాసంఘం .ప్రెసిడెంట్: డీ.కే.హుస్సేన్ పీరా. సెక్రెటరీ: వి. హుస్సేన్ పీరా. ట్రెజరరీ : గూడూరు మహబూబ్ సాబ్. గౌరవ సలహాదారులు : పద్మ వాణి స్కూల్. నాగ పీరయ్య గౌరవ అధ్యక్షులు మహమ్మద్ అలీ నసురుద్దీన్. అకౌంట్ మస్తాన్. మహబూబ్ బాషా,T. బాబయ్య సంజప్ప, సంఘం ఫక్రుద్దీన్ సూర్య స్కూల్ బాబయ్య. కొటే గంటి నబి రసూల్. సిలార్, పెయింటర్ భాష. మెకానిక్ దస్తగిరి. కడియాల పెద్ద హాజీ. విలేఖరి షేక్షావలి. కాకర్ల హసేన్. ఖాదర్ బాషా.చెక్పోస్ట్ రాజ కుళ్లాయప్ప. డి బాబయ్య (శ్రీనివాసపురం), సింగనమల్ల మహమ్మద్ రఫీ. అబ్దుల్లా. నజీర్. బొందల దీన్నే పకరుద్దీన్. అబ్దుల్ రజాక్ మీడియా ,బంధుమిత్రులు మరియు కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



# సిరిపురంలో మురుగు నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం



**యాదాద్రి జిల్లా: రామన్నపేట జూలై 20 (వన్ నేషన్) :** రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు కల్పించడంతో పాటు, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేస్తే పదవులకు కొదవుండదు

## తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రమావత్ సక్రు నాయక్



**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య 3 వ మహాసభ కొత్తగూడెం జిల్లా పారిశ్రామిక పట్టణం పాల్వంచ లో 18-19 తేదీల్లో నిర్వహించారు ఈ మహసభకు తెలంగాణ 300 మంది ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300మంది ప్రతినిధులు హజరైనారు ఈ మహాసభకు రంగారెడ్డి జిల్లా నుండి హాజరైన ఐదుగురు ప్రతినిధులు హాజరు కావడం జరిగినది అందులో హయత్ నగర్ కు చెందిన రమావత్ సక్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్య సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నా ఎన్నికకు సహకరించినటువంటి రాష్ట్ర మహాసభ ప్రతినిధులకు రాష్ట్ర అధ్యక్షు కార్యదర్శి రామ్మూర్తి అంజయ్య నాయక్ కి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్యకి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలుకి సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బాతరాజు నర్సింహకి విప్లవ అభివందనాలు తెలియజేశారు నాపై నమ్మకం ఉంచి సంఘం బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజనుల సమస్యలపై పోరాటాల నిర్వహిస్తానని అన్నారు.

# పాఠకుల్లో విజ్ఞానం పెంపొందించాలి

## నవ మల్లెతీగ మంత్లీ మ్యాగజైన్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ మల్క కొమరయ్య



**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** పాఠకుల్లో మరింత విజ్ఞానం పెంపొందించేలా నవ మల్లెతీగ సకుటుంబ సాహిత్య మాస పత్రిక నిర్వాహకులు కృషి చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కోరారు. జులై నెలకు సంబంధించిన మంత్లీ మ్యాగజైన్ ను సోమవారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాచారంలో బీజేపీ రాష్ట్ర నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, నవ మల్లెతీగ సకుటుంబ సాహిత్య మాస పత్రిక తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ ఇస్కా రాజేష్ బాబుతో కలిసి ఉపాధ్యాయ ఎంఎల్ సీ మల్క కొమరయ్య ఆవిష్కరించారు. ఈ మాస పత్రిక ముందు మరింత ప్రజాదరణ పొందాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య మనస్ఫూర్తిగా కోరుకున్నారు.నవ మల్లెతీగ సకుటుంబ సాహిత్య మాస పత్రిక తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, సీనియర్ జర్నలిస్ట్ ఇస్కా రాజేష్ బాబు కు ప్రత్యేకంగా మల్క కొమరయ్య అభినందనలు తెలిపారు.

# నూతనంగా ప్రారంభమైన వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్




**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** ఎల్. బి. నగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ మమత నగర్ లో ఆదివారం నాడు శ్రీ వసుధైక ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభమైన వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్. ఈ సందర్భంగా శ్రీ వసుధైక ఫౌండేషన్ ఫౌండర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. అప్పుడే పుట్టిన పిల్లలు, చిన్న పిల్లలు జన్యువుల లోపం కారణంగా వినికిడి లోపం, రంగులు గుర్తించకపోవడం, మనుషులు, వస్తువులు స్పష్టంగా కనిపియకపోవడం వంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలకి, తల్లిదండ్రులకి స్వాంతనని కలిగించాలనే ఉద్దేశంతో వాత్సల్య చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభించడం జరిగినది అని పేర్కొన్నారు. లోపం ఉన్న చిన్నపిల్లలకి రకరకాల థెరపీలు, చికిత్సలు వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు - సామూహిక కుంకుమార్చన



**ఎల్బీనగర్, జులై 20/ వన్ నేషన్ :** వారాహి దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట్ మారుతి నగర్ లో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అభిషేకాలు అర్చనలు చేశారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఐదవ రోజు సందర్భంగా అమ్మవారికి విశేషంగా ద్రవ్యాలతో అభిషేకం అలంకరణ, లలితా సహస్రమణామ అదే విధంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన రేలంగి ఫణి శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు గతంలో కాశీ,తమిళనాడు ప్రాంతంలో మాత్రమే నిర్వహించే వారని ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని అర్చకులు ఫణి శర్మ అన్నారు.అమ్మవారి కృప కటాక్షాలు అందరికి కలిసి సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు.

## నమస్తే ఎమ్మిగనూరు ప్రజా సమస్యలపై పోరుబాట





**ఎమ్మిగనూరు జూలై 20 MD యూసుఫ్ (వన్ నేషన్):** స్థలం : మార్కెట్ యార్డ్, ఎమ్మిగనూరు పట్టణం. ఎమ్మిగనూరు మార్కెట్ యార్డులో అకాల వర్షాలతో నష్టపోయిన బి. సెంటర్ గ్రామ రైతు అయిన కర్ణా ను వైఎస్సార్సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు పరామర్శించారు రైతుకు జరిగిన నష్టానికి వెంటనే పరిహారం అందించాలని, గిట్టుబాటు ధరకు వేరుశనగ కొనుగోలు చేయాలని, మార్కెట్ యార్డులో తాగునీరు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాలను తక్షణమే మెరుగు పరచాలని అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తన గుండె చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసిన

## రేవంత్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, వెంకటేష్‌కు కృతజ్ఞతలు



**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మంది నీరు పేదలు ఆర్థిక ఉపశమనం పొందుతు న్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.వెంకటేష్ అన్నారు.గుండె సంబంధిత వ్యాది తో బాధపడుతున్న భువనగిరి నివాసి గట్ల రాములు కాంగ్రెస్ నేత వెంకటేష్ ను కలిసి తనకు హార్ట్ ప్రాబ్లం ఉన్నదని చికిత్స కోసం అరులక్షల రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారని అన్నారు. వెంటనే స్పందించిన వెంకటేష్ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి సిఫారసు లెటర్ ను పంపించి మూడు లక్షల రూపాయల ఎల్ ఓ సి ని మంజూరు చేయించారు. నిమ్స్ ఆసుపత్రిలో రోగి గట్ల రాములు కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన మూడు లక్షల రూపాయల మంజూరు పత్రాన్ని వెంకటేష్ సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా రోగి గట్ల రాములు మాట్లాడుతూ తన గుండె చికిత్స కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి,కాంగ్రెస్ నేత వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.


## శ్రీ జానకి హోమ్స్ కాలనీ నూతన సారథుల ఎన్నిక

### - ఆదర్శ కాలనీగా తీర్చిదిద్ద డమే లక్ష్యం! - కాలనీ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలని నూత న కమిటీ పిలుపు...



**మేడిపల్లి /జూలై 20 /వన్ నేషన్:** మేడిపల్లి పరిధిలోని శ్రీ జాన కి హోమ్స్ కాలనీలో నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కార్య వర్గం అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో కొలువుదీరింది. ఆదివారం కాలనీ వాసుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైం ది. "కాలనీ సర్వతో ముఖా భివృద్ధి–సమిష్టి బాధ్యత" అనే నినాదంతో ముందుకు సాగుతామని నూతన బాధ్యులు స్పష్టం చేశారు.

అసోసియేషన్ అధ్యక్షులు గా కె. రవీందర్ రెడ్డి,ఉపా ధ్యక్షులు గా జి. పాండు, ఏ. రత్నాచారి,ప్రధాన కార్యద ర్శులు గా ఎం. లక్ష్మణ్ రెడ్డి, ఎం. ఫణి వంశీ,సంయుక్త కార్యదర్శులు గా పి. ప్రవీణ్ రెడ్డి, వి. రాజశేఖర్,కోశాధి కారి గా జె. శ్రవణ్, ఆర్గనై జింగ్ కార్యదర్శులు గా పి. అనిల్, పి. ప్రకాష్,సలహా దారులు గా సుమన్, కె. కుమార్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గా పి. శేషి కుమా ర్, కె. రమేష్, ప్రవీణ్, డి. వినోద్, ఆర్. నవీన్ కుమార్, సత్యనారాయణ, ఏ. పృధ్వి రాజ్, జె. మల్లేష్, ఏ. వంశీ. ఎన్నుకున్నారు.



SHREE JANAKI HOMES COLONY WELFARE ASSOCIATION
(Regd.No.........................)
# Muthwelguda, Kachavani Singaram, Ghatkesar Mandal,
Medchal Malkajgiri Dist. 500088

| President | General Secretary | General Secretary | Treasurer |
|---|---|---|---|
| K. RAVINDER REDDY | M. LAXMAN REDDY | M. PHANI VAMSHI | J. SHRAVAN |
| Cell: 7416217768 | Cell: 9959311671 | Cell: 9100666694 | Cell: 9652027096 |

Date: ..................

Vice President
G. PANDU
A. RATHNA CHARY

Organizing Secretary
P. ANIL
P. PRAKASH

Joint Secretary's
P. PRAVEEN REDDY
V. RAJASHEKAR

Advisers
J. SUMAN
K. KUMAR


E.C. MEMBERS
P. SASI KUMAR
K. RAMESH
PRAVEEN
D. VINOD
R. NAVEEN KUMAR
J.V.V. SATYANARAYANA
A. PRUDVIRAJ
J. MALLESH
A. VAMSHI

### ప్రగతి పథంలో కాలనీ..

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శు లు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాలనీ వాసుల కు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో మౌలిక సదుపా యాల కల్పనతో పాటు, అందరూ కలిసికట్టుగా పండుగలు, సేవా కార్యక్ర మాలను నిర్వహిస్తూ ఆదర్శ వంతమైన కాలనీగా తీర్చిది ద్దుతామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులందరూ అసో సియేషన్‌తో సమన్వయం చేసుకుంటూ, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసు లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్ష లు తెలిపారు.

## బియాండ్ ది వైట్ కోట్" ఘనంగా ఆవిష్కరణ

**- భారత తొలి మహిళా ఆర్థో-రోబోటిక్ సర్జన్ డా. చిరంజీవి జీవిత ప్రస్థానాన్ని ఆవిష్కరించిన డా. రాహుల్ - వైద్య సేవ... మానవత్వం... పట్టుదల కలిస్తే చరిత్ర సృష్టించవచ్చని చాటి చెప్పిన స్ఫూర్తిదాయక గ్రంథం**




**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** భారతదేశ తొలి మహిళా ఆర్థో–రోబోటిక్ సర్జన్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యురాలు లిడా. చిరంజీవిలి జీవిత ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ రచయిత లిడా. రాహుల్‌లి రచించిన *Beyond The White Coat -- The Journey of Dr. Chiranjeevi* పుస్తకం నేడు ఘనంగా ఆవిష్కరించ బడింది. ఈ కార్యక్రమానికి వైద్యులు, ప్రముఖులు, విద్యార్థులు, సామాజికవేత్తలు, సాహితీ ప్రేమికులు పెద్ద సంఖ్యలో హాజరై రచయితను, డా. చిరంజీవిని అభినందించారు.

ఈ పుస్తకంలో డా. చిరంజీవి చిన్ననాటి నుంచి ప్రపంచ స్థాయి ఆర్థో–రోబోటిక్ సర్జన్‌గా ఎదిగిన అసాధారణ ప్రయాణాన్ని, ఆమె ఎదుర్కొన్న సవాళ్లను, వైద్య రంగంలో సాధించిన విజయాలను హృద్యంగా ఆవిష్కరించారు. ఒక మహిళ పట్టుదల, క్రమశిక్షణ, సేవాభావంతో ఎంతటి శిఖరాలను అధిరోహించగలదో ఈ గ్రంథం తెలియజేస్తుంది. ఈ సందర్భంగా రచయిత డా. రాహుల్ మాట్లాడుతూ, "నా జీవితంలో మూడు వేల మందికి పైగా వైద్యులను కలిశాను. అయితే డా. చిరంజీవి వ్యక్తిత్వం, రోగుల పట్ల ఆమె చూపించే ఆప్యాయత, అంకితభావం, సేవా తత్వం నన్నెంతో ప్రభావితం చేశాయి. ఆమె చేసిన శస్త్రచికిత్సలు లెక్కించ లేనన్ని. చికిత్స పొందిన వారు ఆమెను వైద్యురాలిగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యురాలిగా భావిస్తారు. వారి అనుభవాలే ఈ పుస్తకానికి ప్రేరణగా నిలిచాయి" అని అన్నారు.

పుస్తకంలో డా. చిరంజీవి వైద్య నైపుణ్యంతో పాటు రోగుల పట్ల ఆమె కనబరిచే మానవత్వం, ఆప్యాయత, నైతిక విలువలు, సేవా భావాన్ని ప్రత్యేకంగా ప్రతిబింబించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన డా.పద్మలక్ష్మి తన అనుభవాన్ని పంచుకుంటూ, "నాకు 66 సంవత్సరాల వయస్సులో మోకాలి సమస్య తీవ్రంగా ఉండేది. కొండలు ఎక్కడం, ప్రయాణాలు చేయడం నా హాబీ. అది ఇక సాధ్యం కాదని భావించిన సమయంలో డా. చిరంజీవిని సంప్రదించాను. ఆమె విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. ప్రస్తుతం నేను ఎలాంటి ఇబ్బంది లేకుండా నడవడమే కాకుండా కొండ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ చేస్తూ నా కలను నెరవేర్చుకుంటున్నాను. నా జీవితానికి మళ్లీ కొత్త వెలుగు ఇచ్చింది డా. చిరంజీవే" అని భావోద్వేగంగా తెలిపారు.

ఈ సందర్భంగా రచయిత డా. రాహుల్ సతీమణి మాట్లాడుతూ, ఈ పుస్తక రచన కోసం డా. రాహుల్ ఎంతో శ్రమించారని చెప్పారు. "డా. చిరంజీవి జీవితంలోని ప్రతి ఘట్టాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి, అర్ధరాత్రి, తెల్లవారుజామున రెండు, మూడు గంటల వరకు మేల్కొని నిరంతరం రచన కొనసాగించారు. ప్రతి అధ్యాయం వెనుక ఆయన అంకితభావం, పరిశోధన, కృషి దాగి ఉంది" అని వివరించారు.

డా. రాహుల్ మాట్లాడుతూ, "ఈ పుస్తకం రూపుదిద్దు కోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ముఖ్యంగా డా. చిరంజీవి అందించిన సమాచారం, ఆమె నాపై ఉంచిన విశ్వాసం, అలాగే నా భార్య అందించిన ప్రోత్సాహం లేకపోతే ఈ గ్రంథం వెలువడేది కాదు. ఇది కేవలం ఒక వైద్యురాలి జీవిత చరిత్ర కాదు... సేవ, మానవత్వం, పట్టుదల, క్రమశిక్షణకు నిలువెత్తు నిదర్శనం" అని అన్నారు.

పుస్తకంలోని ప్రతి అధ్యాయం వైద్య విద్యార్థులకు, యువ వైద్యులకు, మహిళలకు, జీవితంలో లక్ష్యాలను సాధించాలని కలలు కనే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిచ్చేలా రూపొందించబడిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు రచయిత డా. రాహుల్‌ను, డా. చిరంజీవిని ఘనంగా అభినందిస్తూ, ఈ గ్రంథం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. "బియాండ్ ది వైట్ కోట్" కేవలం ఒక పుస్తకం కాదు... సేవతో చరిత్ర సృష్టించిన ఓ వైద్యురాలి అసామాన్య జీవితానికి అక్షర రూపం... ప్రతి వైద్య విద్యార్థి, ప్రతి యువత తప్పక చదవాల్సిన స్ఫూర్తిదాయక గ్రంథం.

### కోరికలు తీర్చే కొంగు బంగారం మెదక్ జిల్లాలోని

## బొంతపల్లిలో వెలిసిన స్వయంభు వీరభద్ర స్వామి ఆలయం

(1వ పేజీ తరువాయి)

24 గంటలు బ్రేక్ ఫాస్ట్ మొదలు రాత్రి డిన్నర్ వరకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. ఆ వసతి గృహం లో ఏసీ రూములు, నాన్ ఏసీ రూములు ఎంతో నీట్ గా అన్ని వసతులతో ఉన్నాయి. ప్రశాంత వాతావరణం లో పచ్చని చెట్ల మధ్య వారు భక్తుల కొరకు నిర్మించారు. ఇంకా భక్తులు పెరుగుతున్న నేపథ్యంలో 2023 లో నూతన వసతి గృహం అందులో పేద సాధారణ కుటుంబాలకు వెసలు బాటు ఉండే విధంగా తక్కువ ధరకు కల్యాణ మండపం ఏర్పాటు చేశామని అందులో కూడా అన్ని వసతులతో ఎలాంటి లోటు లేకుండా లగ్జరీ రూమ్ లు అదే వాతావరణం లో ఏర్పాటు చేశామని నిత్య అన్న సత్రం చైర్మన్ మాడపు వీర మల్లేష్ తెలియజేశారు. సిటీకి దగ్గర లో ఎంతో ప్రశాంత వాతావరణంలో ఈ పుణ్యక్షేత్రం, అన్ని వసతులతో ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్టు సభ్యులకు, దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మేమైతే మంచి ఆధ్యాత్మిక ప్రదేశంలో చక్కటి పర్యావరణ వాతావరణంలో ఉన్న వసతి గృహం లోని ఆతిథ్యంతో ఆ చక్కటి భోజనంతో ఎంతో మంచి అనుభూతి చెందాం మీరు కూడా అక్కడికి విచ్చేసి ఆ అనుభూతిని తరించండి. ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులు పొందండి.

Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**

# యాదాద్రి పవిత్రత మన చేతుల్లోనే: మంజుల

యాదాద్రి యశోదీపం... యుగయుగాల వెలుగై,
భక్తుల హృదయాల్లో భాసిల్లే దివ్య నిలయమై..!
యాదాద్రి పరిరక్షణ కోసం చేసిన చిన్న పని కూడా...
నరసింహుని పాదసేవలో అర్పించిన పుష్పమే..!
"గోవిందా... నరసింహా..." అంటూ గుండెల నిండా
మొక్కుతాం,
గర్భగుడి దర్శనానంతరం గుడి నేలను చెత్తతో
నింపుతాం..!
కొబ్బరికాయ కొట్టి కోరికలు తీర్చమని వేడుకుంటాం,
ప్లాస్టిక్ చెత్తతో పవిత్ర ప్రాంగణాన్ని కలుషితం
చేస్తుంటాం..!
దేవుడికి పూలదండ వేయడం భక్తికి ఒక గుర్తయితే,
దేవుడి ఇంటి ఆవరణాన్ని శుభ్రంగా ఉంచడం భక్తికి
పరమార్థమైతే...
పర్యావరణ పరిరక్షణే పరమపూజ అని పలుకుదాం..!
పచ్చని ప్రకృతినే పరమప్రసాదమని భావిద్దాం.
యాదాద్రిని దర్శించడమే కాదు... యాదాద్రిని రక్షిద్దాం..!
మన చేతులతో చెత్త తొలగించి సేవాభక్తిని చాటుదాం,
ప్లాస్టిక్‌కు వీడ్కోలు పలికి పచ్చదనానికి స్వాగతం
పలుకుదాం,
ప్రతి మొక్కను నాటి భవిత తరాలకు వరమై నిలుద్దాం,
దేవాలయ ప్రాంగణంలో ప్రతి ప్లాస్టిక్ సంచి ప్లాస్టిక్
బాటిల్ మనకు శాపమని గుర్తుంచుకుందాం..!
శుభ్రమైన ప్రతి అడుగు శ్రీనరసింహునికి పుష్పార్చనే,
పచ్చదనంతో నిండిన ప్రతి ప్రాంగణం పరమాత్మకు
హారతియే.
యాదాద్రి మహిమను కీర్తిస్తూ... ప్రకృతిని కాపాడుదాం,
భక్తి, శక్తి, శుభ్రతలతో
స్వామివారి ఆశీస్సులు
పొందుదాం..!



రచన: శ్రీమతి మంజుల
పత్తిపాటి
యాదాద్రి భక్తురాలు
చరవాణి 9347042218

## ప్రెసిషన్ రెస్పిరేటరీ కేర్‌ను అభివృద్ధి చేసేందుకు బ్రాంకియెక్టసిస్ ప్రిసెప్టర్‌షిప్ ప్రోగ్రామ్‌ను

# నిర్వహించిన యశోద హాస్పిటల్స్




**హైదరాబాద్, జులై 20 (వన్‌నేషన్):** హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్, తన అకాడమీ ఫర్ అడ్వాన్స్‌డ్ పల్మనరీ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ (AAPER) ద్వారా 'బ్రాంకియెక్టసిస్ ప్రిసెప్టర్‌షిప్ ప్రోగ్రామ్ -- రియల్-లైఫ్, కేస్-బేస్డ్ ఇంటరాక్టివ్ లెర్నింగ్'ను విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పల్మోనాలజిస్టులు, రేడియాలజిస్టులు, జెనెటిసిస్టులు, ఫిజియోథెరపిస్టులు మరియు రెస్పిరేటరీ మెడిసిన్ నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. బ్రాంకియెక్టసిస్ వ్యాధి నిర్ధారణ, ఫినోటైపింగ్, ప్రెసిషన్ మెడిసిన్ మరియు మల్టీడిసిప్లినరీ మేనేజ్‌మెంట్‌లో వస్తున్న తాజా పరిణామాలపై వైద్యులు తమ జ్ఞానాన్ని పంచుకోవడానికి ఈ అకడమిక్ ప్రోగ్రామ్ ఒక సమగ్ర వేదికగా ఉపయోగపడింది. ఎయిమ్స్ రిషికేశ్, పీజీఐఎంఈఆర్ చండీగఢ్, సీఎంసీ వెల్లూర్, నిమ్స్ హైదరాబాద్, అపోలో హాస్పిటల్స్ మరియు ఇతర ప్రసిద్ధ అత్యుత్తమ కేంద్రాల (సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్) నుండి ప్రముఖ ఫ్యాకల్టీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సైంటిఫిక్ సెషన్స్‌లో రేడియోలాజికల్ ఫినోటైపింగ్, ప్రెసిషన్ మెడిసిన్, సిస్టిక్ ఫైబ్రోసిస్, ప్రైమరీ సిలియరీ డిస్కినేసియా, అలర్జిక్ బ్రాంకోపల్మనరీ ఆస్పెర్‌గిలోసిస్ (ABPA), పోస్ట్-ట్యూబర్క్యులోసిస్ బ్రాంకియెక్టసిస్, దీర్ఘకాలిక యాంటీబయాటిక్ వ్యూహాలు, సూడోమోనాస్ ఇన్‌ఫెక్షన్ల నిర్వహణ మరియు మ్యూకోయాక్టివ్ థెరపీల పాత్ర వంటి కీలక అంశాలపై చర్చించారు. ఇంటరాక్టివ్ కేస్-బేస్డ్ డిస్కషన్స్ ద్వారా పాల్గొన్నవారు ఆధారాలను వాస్తవ క్లినికల్ ప్రాక్టీస్‌లో ఎలా అమలు చేయాలో తెలుసుకున్నారు. అలాగే, పేషెంట్లకు వ్యక్తిగత చికిత్స అందించడానికి మరియు దీర్ఘకాలిక ఫలితాలను మెరుగుపరచడానికి బ్రాంకియెక్టసిస్ వెనుక ఉన్న మూలకారణాన్ని గుర్తించడం ఎంత ముఖ్యమో నిపుణుల నేతృత్వంలోని ప్యానెల్ చర్చలు వివరించాయి.


ఈ ప్రోగ్రామ్‌లో హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ల పరంపర ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇందులో ప్రతినిధులు ఎయిర్‌వే క్లియరెన్స్ టెక్నిక్స్, ఎయిర్‌వే క్లియరెన్స్ పరికరాలు, సిస్టిక్ ఫైబ్రోసిస్ మరియు ప్రైమరీ సిలియరీ డిస్కినేసియా కోసం డయాగ్నస్టిక్ టెస్టింగ్, అలాగే జెనెటిక్ టెస్టింగ్ మరియు కౌన్సెలింగ్‌లో ప్రాక్టికల్ శిక్షణ పొందారు. బ్రాంకియెక్టసిస్ రోగులకు సమగ్ర సంరక్షణ అందించడంలో పల్మోనాలజిస్టులు, ఫిజియోథెరపిస్టులు, లాబొరేటరీ స్పెషలిస్టులు మరియు జన్యు నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ విధానం యొక్క ప్రాముఖ్యతను ఈ నైపుణ్యాధారిత సెషన్లు మరింత బలోపేతం చేశాయి.

ఈ సందర్భంగా హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ & క్లినికల్ డైరెక్టర్ -- క్లినికల్ అండ్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ, మరియు ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ వి. నాగార్జున మాటూరు మాట్లాడుతూ.. "భారతదేశంలో బ్రాంకియెక్టసిస్ అనేది తగినంత గుర్తింపుకు నోచుకోని, కానీ అంతకంతకూ పెరుగుతున్న ముఖ్యమైన దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధి. దీనికి కారణాలు మరియు చికిత్సా అవసరాలు ఒక రోగికి మరొక రోగికి మధ్య చాలా విభిన్నంగా ఉంటాయి.

వ్యాధికి మూలకారణాన్ని గుర్తించడానికి, ప్రెసిషన్ మెడిసిన్ సూత్రాలను అవలంబించడానికి మరియు మల్టీడిసిప్లినరీ సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రాక్టికల్, ఆధార-ఆధారిత విధానాలతో వైద్యులను సన్నద్ధం చేయడమే ఈ ప్రిసెప్టర్‌షిప్ ద్వారా మా లక్ష్యం. నిపుణుల నేతృత్వంలోని చర్చలను హ్యాండ్స్-ఆన్ లెర్నింగ్‌తో కలపడం ద్వారా, మేము ప్రారంభ దశలోనే వ్యాధి నిర్ధారణను మెరుగుపరచాలని, రోగుల సంరక్షణను ఆప్టిమైజ్ చేయాలని మరియు అంతిమంగా బ్రాంకియెక్టసిస్‌తో బాధపడుతున్న వ్యక్తుల జీవన ప్రమాణాలను పెంపొందించాలని ఆశిస్తున్నాము" అని అన్నారు.

# కాలనీ సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు కాంగ్రెస్ నేత కర్రె రాజేష్ వినతి

**మేడిపల్లి /జూలై 20 /వన్ నేషన్:** పోచారం డివిజన్, కాచవా ని సింగారం పరిధిలోని జానకి హోమ్స్ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం కాంగ్రెస్ నేత, పోచారం డివిజన్ అధ్యక్షులు కర్రె రాజేష్ స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం డిప్యూటీ కమిషనర్‌కు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... జానకి హోమ్స్ కాలనీలో సరైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం తో మురుగునీరు రోడ్లపై, ఖాళీ ప్లాట్లలో నిలిచిపోతోం దని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల నివాసాల్లోకి మురు గునీరు చేరడమే కాకుండా, దోమలు, ఈగలు వృద్ధి చెంది దుర్వాసన వెదజల్లు తున్నాయని పేర్కొన్నారు. ఫలితంగా కాలనీ వాసులు తీవ్ర అనారోగ్యానికి గురై విషజ్వరాల బారిన పడుతు న్నారని తెలిపారు. ఈ డిమాండ్లలో జానకి హోమ్స్ కాలనీ స్ట్రీట్ నంబర్ 6లోని ప్లాట్ నంబర్ 109 (పండు ఇల్లు) నుండి వినయ్ ఆర్కే డ్ ప్లాట్ నంబర్ 104 వరకు భూగర్భ మురికి కాలువను నిర్మించాలి. కాలనీలో నెలకొ న్న డ్రైనేజీ సమస్యపై అధి కారులు వెంటనే విచారణ జరిపి, శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, సంబం ధిత అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టాలని కర్రె రాజేష్ కోరారు.



POCHARAM DIVISION CONGRESS COMMITTEE
# H.No. 2-44, Kachavani Singaram, (Di) Pocharam, Ghatkesar (C), Medchal - Malkajgiri Dist - 500088.
Mobile: 9989645656 I Email: karrerajesh03@gmail.com

KARRE RAJESH
Malkajgiri Municipal Corporation,
Pocharam Division (08) President

Date: 16/7/2026

గౌరవనీయులైన
డిప్యూటీ కమిషనర్ గారికి,
పోచారం డివిజన్,
ఘట్‌కేసర్ సర్కిల్,
మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.

విషయం : పోచారం డివిజన్ కాచవాని సింగారం పరిధిలోని జానకి హోమ్స్ కాలనీ లో భూగర్భ మురికి కాలువ లేక మురుగు నీరు రోడ్లపై మరియు ఓపెన్ ప్లాట్స్ లో నిలువడం వలన ఇండ్లలోకి నీరు చేరి ఈగలు దోమలు పెరిగి దుర్వాసన వలన ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు కావున కాలనీ వాసులపై కొంచెం దృష్టి సారించి భూగర్భ మురికి కాలువ నిర్మాణం చేయించాలని కోరుతున్నాము.

జానకి హోమ్స్ కాలనీ స్ట్రీట్ నెంబర్ 06లో ప్లాట్ నెం - 109 పండు ఇంటి నుండి వినయ్ ఆర్కెడ్ ప్లాట్ నెం 104 కాచవాణి సింగారం ఇంటి వరకు భూగర్భ మురికి కాలువ నిర్మాణం చేయించగలరు ఇట్టి విషయంపై తగిన విచారణ జరిపి కాలనీవాసుల యొక్క డ్రైనేజీ సమస్యను తీర్చగలరని నా యొక్క మనవి.

ధన్యవాదములతో

OFFICE OF THE DEPUTY COMMISSIONER
Inward No:
Date: 16/07/2026
GHMC GHATKESAR CIRCLE

KARRE RAJESH

# నమస్తే ఎమ్మిగనూరు

## - ప్రజా సమస్యలపై పోరుబాట- వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు, జూలై 20 (వన్‌నేషన్):** నమస్తే ఎమ్మిగనూరు -- ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఎమ్మిగనూరు మార్కెట్ యార్డును సందర్శించి, ఆదివారం కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను సోమవారం పరామర్శించారు.





దేవనకొండ మండలం బి సెంటర్ గ్రామానికి చెందిన కరుణ అనే రైతు సుమారు 12 క్వింటాళ్ల వేరుశనగను అమ్మకానికి మార్కెట్ యార్డుకు తీసుకువచ్చారు. అయితే సాయంత్రం కురిసిన వర్షానికి ఆయన ఆరబోసిన వేరుశనగపై వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు చేరడంతో పంట పూర్తిగా తడిసి తీవ్ర నష్టం వాటిల్లింది. తాను ఎంతో కష్టపడి పండించిన పంట కళ్లముందే నీటిపాలవడంతో కరుణా అనే రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ, మార్కెట్ యార్డులో సరైన వసతులు లేకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని రాజీవ్ రెడ్డి కి కన్నీటి పర్యంతమై వివరించారు. తనకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం ద్వారా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రైతు సమస్యపై వెంటనే స్పందించిన ఎర్రకోట రాజీవ్ రెడ్డి బాధిత రైతుకు ధైర్యం చెప్పి, తడిసిన వేరుశనగను స్వయంగా పరిశీలించారు. అనంతరం మార్కెట్ యార్డ్ అధికారులతో మాట్లాడి రైతుకు జరిగిన పూర్తి నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వమే పరిహారం అందించడంతో పాటు గిట్టుబాటు ధరకు వేరుశనగను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మార్కెట్ యార్డులో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ, రైతులకు కనీస తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేదని, ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా మార్కెట్ యార్డులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ బెడ్లు ఏర్పాటు చేసి వాటి ఎత్తును పెంచాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి మురుగునీరు వెంటనే బయటకు వెళ్లేలా శాశ్వత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.